క్లుప్తంగా

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి

మధురవాడ: చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జాతీయ రహదారిపై ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం గురువారం ఓ ప్రకటనలో కోరారు. ఈ విషయంపై హైవే అధికారులతోపాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లేఖ రాస్తామని తెలిపారు. సుమారు 3,700 మంది విద్యార్థులు ఈ హైస్కూల్‌లో చదువుకునేందుకు రోజూ వస్తూ హైవే దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారితోపాటు స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు.

'ఆంగ్ల భాషలో బోధన బలవంతంగా రుద్దొద్దు'

కొమ్మాది: భాష అనేది బలమైన ఆయుధమని, అందులోనూ ప్రపంచ భాషగా పేరొందిన ఆంగ్లంలో ప్రావీణ్యం అవసరమని, అయితే బలవంతంగా బోధనను రుద్దడం సరికాదని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీ భరత్ అన్నారు. గీతంలో గురువారం నిర్వహించిన అమెరికన్ లిటరేచర్ అండ్ పాపులర్ కల్చర్ అంతర్జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. భాషను లోతుగా అర్థం చేసుకోవాలంటే సంస్కృతిపై అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో అమెరికాకు చెందిన బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీ పాపులర్ కల్చర్ విభాగం ప్రొఫెసర్ క్రిస్టెన్ రుడిసెల్, విశ్రాంత ప్రొఫెసర్ ఎ.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

గీతంను సందర్శించిన వెటర్నరీ విద్యార్థులు

కొమ్మాది: గరివిడిలో గల శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం వెటర్నరీ సైన్స్ కళాశాల విద్యార్థులు గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వద్ద ఔషధ ప్రయోగశాల, ఫార్మసీ విభాగాన్ని సందర్శించారు. ఔషధ తయారీ సమయంలో పరిశోధకులు జంతువులపై చేసే ప్రయోగాలు, వాటికి సంబంధించిన చట్టాలు, వెటర్నరీ నిపుణుల పాత్ర వంటివి అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ విభాగం పరిశోధకులు డాక్టర్ ఎన్.హరిశంకర్ మాట్లాడుతూ జంతువుల పట్ల తీసుకునే జాగ్రత్తలు వివరించారు.


రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



పనులు పర్యవేక్షిస్తున్న ఏసీపీ శ్రీనివాస్

కొమ్మాది: కె.నగరపాలెం నుంచి కాపులుప్పాడ వరకు 40 అడుగుల రోడ్డు విస్తరణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. రోడ్డుకు ఇరువైపులా ఉన్న నిర్మాణాలను ఏసీపీ డి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. రోడ్డు విస్తరణకు స్థానికుల నుంచి సానుకూల స్పందన లభిస్తోందని, అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అతి త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు రోడ్డు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు.

అయ్యప్ప సేవా సంఘ కార్యవర్గం



బాధ్యతలు స్వీకరిస్తున్న అధ్యక్ష, కార్యదర్శులు ఎర్నినాయుడు, నర్సింగరావు తదితరులు

భీమునిపట్నం: భీమిలి బీచ్ సమీపంలోని శ్రీ వీరాంజనేయ అయ్యప్ప సేవా సంఘం నూతన కార్యవర్గం గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా కొమ్మినేని ఎర్నినాయుడు, కార్యదర్శిగా మొకర నర్సింగరావు, కోశాధికారిగా పిల్లి శ్రీను, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దూడ మహేష్, ఉపాధ్యక్షునిగా కదిరి జగన్నాథం, సహాయ కార్యదర్శిగా కోండ్రు గోవిందరాజు ఎన్నికయ్యారు. తమకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తామని వీరు తెలిపారు. సభ్యులు గుగ్గిళ్ల సాయి, మధు పంతులు, వేణు గురుస్వామి, నల్లి నర్సింగరావు, సాంబరెడ్డి, కోండ్రు రామసూరప్పడు, కనకల సన్నిబాబు పాల్గొన్నారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్'లో తొలి ర్యాంక్ సాధిద్దాం

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌లో పుస్తకం చదువుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తదితరులు

తగరపువలస: స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో జీవీఎంసీని ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రజలంతా సహకరించాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. స్థానిక గ్రంథాలయ వీధిలో ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం కేంద్రం లోపల యువత కోసం ఏర్పాటు చేసిన బుక్ కేఫ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో ప్రతి ఒక్కరూ జీవీఎంసీకి సహకరించాలని కోరారు. తడి, పొడి, ప్రమాదకరమైన చెత్తను వేర్వేరుగా సేకరించి క్లాప్ వాహనాలకు ఇవ్వాలని సూచించారు. ఇళ్లలో వినియోగంలో లేని పేపర్లు, పుస్తకాలు, ఫర్నిచర్, సీసాలు, పాలిథిన్, వస్త్రాలను బయట పడేయకుండా ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌కు అందిస్తే అక్కడి సిబ్బంది వాటికి ప్రయోజనం చేకూరుస్తారన్నారు. ఇలాంటి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయడం వల్ల కాలుష్యంతోపాటు పశుపక్ష్యాదులకు ప్రాణనష్టం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బుక్ కేఫ్‌లో పుస్తకాలను పరిశీలించారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్సీ బి.రాము, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, వైఎస్సార్ సీపీ 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా సరళారాణి, కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, వార్డు అధ్యక్షుడు జగుపల్లి ప్రసాద్, శిల్లా కరుణాకరరెడ్డి, డబ్బీరు ప్రశాంతి, జీరు వెంకటరెడ్డి, చిప్పాడ వెంకటేష్, కొప్పల రమేష్, చేట్ల ఎల్లయ్యరెడ్డి, చిల్ల ప్రమీల, అక్కరమాని చినబాబు, పందిరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు..

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టికి జీవీఎంసీ ఒకటో వార్డు పాచిమెట్ట మహిళలు అక్కడ రహదారి సమస్యను తీసుకొచ్చారు. అలాగే రెండో వార్డు ఆదర్శనగర్‌కు చెందిన డ్రైనేజీలు, సీసీ రోడ్ల సమస్యలను వివరించారు. సంతపేట గొల్లవీధిలో ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉన్న స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మించాలని స్థానికులు ఆయనను కోరారు.

జీరు శ్రీనివాసరెడ్డికి పరామర్శ...

ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు జీరు శ్రీనివాసరెడ్డిని వలందపేటలోని ఆయన ఇంట్లో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పరామర్శించారు. శ్రీనివాసరెడ్డి ఆరోగ్యం గురించి ఆయన భార్య వైఎస్సార్‌సీపీ వార్డు మహిళా అధ్యక్షురాలు జీరు సుజాతను అడిగి తెలుసుకున్నారు.

అంతర పంటలతో రైతులకు ఆదాయం



మజ్జివలసలో మాట్లాడుతున్న జిల్లా ఉద్యానవన అధికారి మన్మధరావు

తగరపువలస: ఆయిల్ పామ్‌లో అంతర పంటలుగా కూరగాయలు సాగు చేయడం వల్ల రైతులకు అధిక ఆదాయం వస్తుందని జిల్లా ఉద్యానవన శాఖాధికారి మన్మధరావు తెలిపారు. భీమిలి మండలం మజ్జివలసలో గురువారం శారదా వ్యాలీ డెవలప్‌మెంట్ సమితి, మాడుగులకు చెందిన శాంతి ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆయిల్‌పామ్ తోటల సాగు, వాటి ద్వారా వచ్చే లాభాలు, సస్యరక్షణను వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీలను తెలిపారు. రైతులు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్‌ను సాగు చేసుకోవాలని సూచించారు. సర్పంచ్‌లు తుపాకుల ఆదిలక్ష్మి, కాద సూర్యనారాయణ, మండల ఉద్యానవనశాఖాధికారి స్వాతి పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలు



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న జెడ్సీ కనక మహాలక్ష్మి

మధురవాడ: జీవీఎంసీ జోన్ – 2 పరిధిలో జగనన్న ఇళ్ల లబ్ధిదారులు అందరితోనూ తక్షణమే బ్యాంకు ఖాతాలు తెరిపించాలని జెడ్సీ కనక మహాలక్ష్మి ఆదేశించారు. జోనల్ కార్యాలయంలోని తన చాంబర్‌లో సచివాలయ సిబ్బందితో గురువారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జోన్‌కి చెందిన లబ్ధిదారులకు ఆనందపురం మండలంలో పలు ప్రాంతాల్లో జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం సెంటు స్థలం చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అక్కడ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ 803 మంది లబ్ధిదారులు బ్యాంకు రుణాల కోసం అకౌంట్‌లు తెరవలేదన్నారు. వీరందరికీ అవగాహన కల్పించి ఖాతాలు తెలిపించాలని సూచించారు. ఈ విషయంలో ఎవరు అలసత్వం ప్రదర్శించినా ఉపేక్షించేది లేదని చెప్పారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో యునాని మందులు



కొత్తగా వచ్చిన యునాని మందులు

భీమునిపట్నం: భీమిలి ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలోని యునాని వైద్యశాలకు గురువారం కొన్ని మందులు కొత్తగా అందుబాటులోకి వచ్చాయి. గతంలో ఇక్కడ ఉన్న వైద్యశాలలో వైద్యునితోపాటు మందులు లేకపోవడంతో మూతపడింది. ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం వైద్యురాలి నియామకం జరిగింది, ఇప్పుడు మందులు కూడా వచ్చాయి. ఆస్తమా, పైల్స్, మలబద్ధకం, చర్మవ్యాధులు, అజీర్ణం, అసిడిటీ, కీళ్ల నొప్పులు, మైగ్రేన్ తలనొప్పి, కాలేయ వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులోకి వచ్చాయని వైద్యురాలు బి.ప్రతిభ తెలిపారు.

రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. గతంలోలాగా పూర్తి స్థాయిలో మందులు రానున్నాయని, అన్ని సమస్యల వైద్యానికి రోగులు ఇక్కడకు రావచ్చని ఆమె తెలిపారు.

కాలువ నిర్మాణ పనుల పరిశీలన



పాండ్రంగిలో కాలువ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో విజయ్ కుమార్

పద్మనాభం: మండలంలోని పాండ్రంగిలో జరుగుతున్న కాలువల నిర్మాణ పనులను గురువారం ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున్ జూలై 4న అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన సందర్భంగా సర్పంచ్ పల్లి ఝాన్సీ కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు కలెక్టర్ రూ.40 లక్షలు మంజూరు చేశారు. ఆ నిధులతో పాండ్రంగిలోని ఇందిరమ్మ కాలనీలో సిమెంటు కాలువలు నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఆయనవెంట ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ బంగారునాయుడు ఉన్నారు.

వెలిగిన వీధి దీపాలు

సాక్షి ఎఫెక్ట్..



భీమిలి రోడ్డులో విద్యుత్ దీపాల వెలుగులు

తగరపువలస: జీవీఎంసీ 1, 2 వార్డుల్లో వీధి దీపాల పునరుద్ధరణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. 'వీధి దీపాలు వెలగక అంధకారం' శీర్షికతో సాక్షిలో బుధవారం ప్రచురించిన వార్తకు జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు గురువారం స్పందించారు. ఇటీవల హై ఓల్టేజీ కారణంగా ఈ రెండు వార్డుల్లో 20 వరకు వీధిదీపాలు కాలిపోయాయి. గురువారం భీమిలి రోడ్డులోని పాత ఆంధ్రా బ్యాంకు నుంచి పాత కృష్ణా కళాశాల వరకు 8 ఎల్ఈడీ దీపాలను అమర్చి వెలిగించారు. మిగిలిన వీధి దీపాలను హరిజన సంతపేట నుంచి చిట్టివలస సప్తగిరి థియేటర్ రహదారి, మైలపల్లి వారి కళ్లాల నుంచి గోస్తనీనది అప్రోచ్ రోడ్డులో పునరుద్ధరించనున్నట్టు సిబ్బంది తెలిపారు.

మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలి



మారికవలస ఆర్‌జీకే కాలనీలో లబ్ధిదారుకు కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

మధురవాడ: ''మా అమ్మనాన్న చనిపోయారు. తమ్ముడు నేను ఉన్నాం. నాకు క్యాన్సర్ రావడంతో శస్త్ర చికిత్స జరిగింది. ఈ రోజు ఉన్నాను..., తింటున్నాను.. అంటే జగనన్న చలవే... మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి కావాలి'' అని ఆర్‌జీకే కాలనీ టీఆర్ 11 బ్లాక్‌కి చెందిన రాజమహంతి పరమేశ్వరి ఆనందంతో చెప్పారు. జీవీఎంసీ 5వ వార్డు మారికవలస ఆర్‌జీకే పాత కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పలు నివాసాల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని, ప్రభుత్వం ద్వారా ప్రజలకు జరిగిన మేలును వివరించారు. ఇందుకు సంబంధించి సంక్షేమ పథకాల కరపత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి సీఎం అయితేనే సంక్షేమ పథకాలు, వలంటీర్, సచివాలయ వ్యవస్థలు కొనసాగుతాయని చెప్పారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత అందిరిపైనా ఉందన్నారు. ఈ సందర్భంగా కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరా మెరుగుపరచాలని, ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. వీటిపై తక్షణ చర్యలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు, భీమిలి ఏఎంసీ డైరెక్టర్ జీఎస్ రెడ్డి, సచివాలయ కన్వీనర్‌లు ఎస్.రుషికేశ్వరరావు, టి.ప్రసాదరావు, వివిధ విభాగాల నాయకులు ముచ్చు రామారావు, బండారు శివలక్ష్మి, బోయి సుజాత, గాయిత్రి, సీత, అంబటి లక్ష్మి, జ్యోత్స్న, కె.శంకరరావు, జి.వెంకటేష్, సింహాచలం ట్రస్ట్ బోర్డు సభ్యులు పీకేఎమ్ పాత్రుడు, ఎస్.బాబ్జి, వంకర అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం



లబ్ధిదారులకు సంపూర్ణ పోషణ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



అన్నవరంలో కిట్లు అందిస్తున్న సర్పంచ్ సంతోషికుమారి, వైస్ ఎంపీపీ దుర్గాలమ్మ



మజ్జిపేటలో కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సూరినాయుడు, తదితరులు



వివేకానంద కాలనీలో పోషణ కిట్లతో వైద్యుడు హరీష్, తదితరులు

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఆనందపురం : సమాజంలోని అన్ని వర్గాల మహిళల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ, టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం ద్వారా పోషకాహారం సక్రమంగా అందాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గర్భిణులు, బాలింతలకు కిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేశారన్నారు. దేశంలో చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు. గతంలో చంద్రబాబు నాయుడు రుణమాఫీ, సున్నా వడ్డీ మాఫీ అంటూ మహిళలను మోసం చేశారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. జగనన్న సురక్ష ద్వారా భీమిలి నియోజకవర్గంలో 25 వేల మందికి ధ్రువపత్రాలు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో భీమిలి ఐసీడీఎస్ పీవో శ్రీదేవి, ఎంపీడీవో అడపాలవరాజు, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ బొట్టా ధనలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం, నాయకులు మజ్జి వెంకటరావు, కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, బంటుబిల్లి మణిశంకర నాయుడు, పాండ్రంకి అప్పారావు, పిన్నింటి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అందరికీ సంపూర్ణ ఆరోగ్యం

తగరపువలస: భావితరాలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండటం కోసమే ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్ రెడ్డి ఖర్చుకు వెనుకాడకుండా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నారని భీమిలి వైస్ ఎంపీపీ సురపతి దుర్గాలమ్మ అన్నారు. మండలంలోని అన్నవరం పంచాయతీ ఎర్రయ్యపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ మేరుగు సంతోషికుమారితో కలిసి టేక్ హోం రేషన్ కిట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు మేరుగు ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు. పాత మూలకుద్దులో విశ్రాంత వీఆర్వో, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కొయ్య అప్పల సూర్యనారాయణరెడ్డి చేతుల మీదుగా కిట్లు పంపిణీ చేశారు. రేఖవానిపాలెం పంచాయతీలో సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ పీతల గంగశ్రీను, వార్డు సభ్యుడు మల్లేటి మహేష్, పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లేటి హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు. మజ్జిపేట అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ మజ్జి సూరినాయుడు తదితరులు టేక్ హోం రేషన్ కిట్లు పంపిణీ చేశారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణతో ఆరోగ్యకర సమాజం

పద్మనాభం: ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బాలింతలు, గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారని ఎంపీపీ కంటుబోతు రాంబాబు అన్నారు. మండలంలోని మద్ది అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గర్భిణులు, బాలింతలకు సంపూర్ణ పోషణ కిట్లు ఆయన పంపిణీ చేశారు. సర్పంచ్ బుగత సన్యాసమ్మ, బుగత సత్యనారాయణ, అంగన్‌వాడీ కార్యకర్తలు కాళ్ల వెంకటలక్ష్మి, బంగారమ్మ పాల్గొన్నారు.

తగరపువలస: భీమిలి మండలం దాకమర్రి పంచాయతీలో గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఎంపీపీ దంతులూరి వాసురాజు గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చెల్లూరి పైడప్పడు, ఎంపీటీసీ సభ్యుడు చెల్లూరి నగేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ: జీవీఎంసీ 7 వార్డు మధురవాడ సమీపంలోని మల్లయ్యపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో కార్పొరేటర్ పిల్లా మంగమ్మ వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. టీడీపీ వార్డు కార్యదర్శి అచ్యుతరావు, సోంపాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ 5వ వార్డు వివేకానంద కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో యూపీహెచ్‌సీ వైద్యుడు ఎ.హరీష్ లబ్ధిదులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేశారు. కార్యకర్త శ్రీదేవి, మహిళా పోలీస్‌లు హరిత, ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందిస్తున్న ఎంపీపీ రాంబాబు, తదితరులు



దాకమర్రి పంచాయతీలో పోషకాహార కిట్లతో ఎంపీపీ వాసురాజు, తదితరులు



రేఖవానిపాలెంలో కిట్లు అందిస్తున్న సర్పంచ్ శ్రీనివాసరావు

సాయిబాబా ఆలయంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న భక్తులు

తగరపువలస: చిట్టివలస జ్యూట్‌మిల్లు షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో భానుమతి, రమాదేవి, ఆకెళ్ల రవిగణేష్, మేకల శ్రీను, బెల్లాపు రాము, నీలాపు సురేష్‌రెడ్డి, కంబవు శివ, కోలా శివకుమార్, మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పింఛన్ అందజేత



ఆస్పత్రిలో లక్ష్మికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ శ్రావణి

పద్మనాభం: విశాఖపట్నం ఎన్నారై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణాపురం గ్రామానికి చెందిన కాదూరు లక్ష్మికి వితంతు పింఛన్ రూ.2750ను వలంటీర్ సురాల శ్రావణి గురువారం ఆస్పత్రికి వెళ్లి అందజేసింది. ఆనందపురం సమీపంలోని ప్లేవైడ్ కంపెనీలో లక్ష్మి కూలీగా పని చేస్తుంది. ప్రమాదవశాత్తు రెండు వారాల క్రితం తలకు గాయాలవడంతో ఆమె విశాఖపట్నంలోని ఎన్నారై ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. లేవలేని పరిస్థితిలో ఉన్న లక్ష్మికి పింఛన్ నగదును ఆస్పత్రికి వెళ్లి వలంటీర్ శ్రావణి అందజేసింది.

సింహగిరిపై శాశ్వత షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలి

సింహాచలం : సింహగిరి వర్తకుల మనోభావాలను అర్థం చేసుకుని ఆమోదయోగ్యమైన స్థలంలో శాశ్వత షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని సింహగిరి వర్తసంఘం ప్రతినిధులు మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావును కోరారు. నగరంలో గురువారం ముత్తంశెట్టిని కలిసిన వర్తక సంఘం నాయకులు, వర్తకులు ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. సింహగిరినే నమ్ముకుని తామంతా తరతరాలుగా వ్యాపారాలు సాగిస్తున్నామని తెలియజేశారు. అప్పట్లో సింహగిరి రాజగోపురం ఎదురుగా ఉన్న మార్గంలో ఉన్న తమ ఇళ్ల ముందే వ్యాపార దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవించే వాళ్లమన్నారు. ఆ తర్వాత సింహగిరి అభివృద్ధికి తామంతా సహకరించి బాబుగారి దొడ్డిలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌కు మారామన్నారు. మళ్లీ 2008లో ప్రారంభమైన సింహగిరి దివ్యక్షేత్రం అభివృద్ధి పనులకు కూడా ఎలాంటి అడ్డంకులు చెప్పకుండా నిర్వాసితులమంతా కొండ దిగువకు వెళ్లిపోయామన్నారు.

నిర్వాసితులకు తాత్కాలికంగా సింహగిరిపై బస్టాండ్‌లో షాపింగ్ కాంప్లెక్స్‌ను షెడ్ల రూపంలో నిర్మించి ఇచ్చారన్నారు. ఇప్పుడు కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ప్రసాద్ స్కీమ్ అభివృద్ధి పనుల్లో రూ.5 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళిక చేసిందన్నారు. తమకు ఆమోదయోగ్యమైన ప్రదేశంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా రెండు స్థలాలను సూచించారు. దక్షిణ రాజగోపురం నుంచి భక్తులు బయటకు వెళ్లే మార్గంలోకాని, మే ఐ హెల్ప్ యూ కేంద్రానికి వెనుక ఉన్న తాత్కాలిక పార్కింగ్ వద్దకాని నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తే తమకు మేలు జరుగుతుందని ముత్తంశెట్టికి విజ్ఞప్తి చేశారు. వర్తకసంఘం ప్రతినిధులు సానబోయిన రాజు, కర్రి సత్తిబాబు, మొగ్గ కిరణ్ తదితరులు ముత్తంశెట్టి శ్రీనివాసరావును కలిశారు.